అకుల మరియు ప్రిస్కిల్ల, 'వృత్తిరీత్యా' డేరాలు కుట్టువారు

# కార్యకర్తలు లేదా స్వేచ్ఛా సేవకులు తమను తాము పోషించుకొంటూ క్రీస్తు శరీరానికి సహాయపడతారు

పిల్లలకు బోధించేవారు విధిగా V3b ని చదవాలి

**1. క్రొత్త పనివారిని లేదా సేవకులను చేర్చుకోవడానికి నీ హృదయాన్ని మరియు మనసును సిద్ధపర్చుకో :**

**ప్రార్థన :** "ప్రభువైన యేసూ, మేము నిన్ను ప్రేమిస్తున్నాం మరియు నిన్ను సేవించాలని కోరుకొంటున్నాం. దయచేసి మా చేతి పనిని ఆశీర్వదించు. మేము మా కాళ్ళమీద నిలబడి మా అవసరాలకు సరిపడా సంపాదించుకొని నీ శరీరానికి సేవచేయడానికి, మరియు నిర్లక్ష్యం చేయబడిన ప్రజల మధ్య నీ రాజ్యసువార్తను విస్తరింప చేయడానికి సహాయం చేయి."

చాలా ప్రాంతాలలోని కాపరులు మరియు అపొస్తలులు అకుల, ప్రిస్కిల్లలవలె తమను తాము పోషించుకొంటూ క్రీస్తు సంఘానికి కూడ సహాయపడ్డారు. అలా ఉండాల్సిన స్థలాలేవంటే.


ఎ. ఎక్కడైతే విశ్వాసులు క్రొత్త సహవాసాలను మరియు క్రొత్త బృందాలను స్థాపిస్తున్నారో అక్కడ.

బి. నీవుగాని నీచే పంపబడ్డ అపొస్తలులుగాని "పని" పట్ల సరియైన దృక్పథాన్ని కనపర్చుట మరియు నేర్పించుట అవసరమైన చోట. థెస్సలోనీకయలోని సోమరులైన క్రైస్తవుల మధ్య పౌలు అలాగే చేశాడు. 2 థెస్సలొనిక 3:6–13.

సి. యేసునువెంబడించే వారిపట్ల అధికారులు క్రూరంగా వ్యవహరించినప్పుడు.

డి. ఎక్కడైతే విశ్వాసులు నిరుపేదలో తమ కాపరులను పోషించలేని స్థితిలో ఉంటారో అక్కడ. ఒకవేళ క్రొత్త నాయకులను త్వరత్వరగా తయారుచేయవల్సివస్తే పనిచేసి వారిని బలపర్చవల్సిన అవసరం మరింతగా ఉంటుంది.

నీ సంఘం త్వరత్వరగా అభివృద్ధి చెంది, క్రొత్త సహవాసాలను, మరియు బృందాలను స్థాపిస్తున్నట్టయితే, నీవు క్రొత్త నాయకులకు తర్ఫీతునిచ్చి వారేమేమి చేయాలో తెలియజేయాలి. స్థిరంగా సేవచేసేలా ప్రోత్సహించాలి. నీవు వేరే నగరాలలో లేదా దూర ప్రాంతాలలో నూతన సంఘాలను స్థాపించినట్టయితే నీవుగానీ నీ చేత పంపబడిన అపొస్తలులుల గాని తమను తాము పోషించుకోవడానికి ఒక చిన్న వ్యాపారమేదైనా చేయవచ్చు.



**అకుల మరియు ప్రిస్కిల్ల ఒక చిన్న వ్యాపారము కలిగియుండిరి మరియు పౌలును పనిలో పెట్టుకొనిరి.**

**అపో.కా. 18:1–3**లో ఈ క్రింది విషయాలు కనుగొనండి.

- అకుల ప్రిస్కిల్లలకున్న చిన్న వ్యాపారమేది? *(అపో.కా. 18:3 వచనం)*
- వారు ఏ నగరాన్ని విడిచి వచ్చేటప్పుడు తమ వ్యాపారాన్ని వెంట తెచ్చుకొన్నారు? *(2)*
- అవసరతలో ఉన్న ఏ సువార్తికునికి వారు తమవద్ద పనినిచ్చారు? *(3)*

**అపో.కా. 18:24–26**లో క్రింది విషయాలు కనుగొనండి.

- అకుల, ప్రిస్కిల్లలు తమ ఇంట్లో ఎవరికి దీర్ఘకాలం పాటు శిక్షణ నిచ్చారు?
- వారు అపొల్లోను ఎక్కడ కలుసుకొన్నారు? *(సినగోగు అంటే యూదుల ప్రార్థన మందిరం)*

**రోమా 16:3-5**లో చూడవచ్చు.

- తమను తాము పోషించుకొంటూ తమ కాళ్ళమీద తాము నిలబడిన అకుల ప్రిస్కిల్లలను గూర్చి పౌలు ఏ విధంగా వర్ణించాడు? *(3)*
- వారు పౌలుతో కలిసి పనిచేసిన ప్రదేశం సురక్షితమైనదా? ప్రమాదకరమైనదా? *(4)*
- వారు వెళ్ళే సంఘం ఎక్కడ కూడుకొనేది? *(5)*

**2. మీ జతపనివారితో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలు రూపొందించుకొండి. క్రొత్త సహవాసాలను ప్రారంభించడానికి ప్రణాళికలను తయారు చేసుకొండి.**

అకుల ప్రిస్కిల్లలను గూర్చి మీరేం నేర్చుకొన్నారో మీ తోటి పనివారితో కలసి సమీక్షించండి. వారు రెండు పనులు చేయవల్సి ఉంటుందని మీ తోటివారితో చెప్పండి. ఒకటి వారి జీవనం గడపడానికి ఒక ఉద్యోగం. రెండవది దేవుని కొరకు వారుచేసే కాపరి పని. క్రొత్త సహవాసాలను స్థాపించాలంటే మీరందరు కలిసి చిన్న వ్యాపారంచేసే అవసరమేమన్నా ఉందేమో ఆలోచించండి.

వారు ఎటువంటి వ్యాపారం చేస్తే బాగుంటుందో చర్చించండి.

- అవసరమైతే వేరొక పట్టణానికి మార్చుకోగల వ్యాపారమై ఉండాలి.
- వారంతటవారు నిర్వహించగల చిన్న వ్యాపారమై ఉండాలి.
- తాను కూడ క్రొత్త సహవాసాలను ఏర్పరచగలిగిన వ్యక్తిని తమ వద్ద పనివానిగా వారు చేర్చుకోవచ్చు.
- చాలా సరళమైన పని విధానంతో తక్కువ ఖర్చుతో ప్రారంభించగల వ్యాపారమై ఉండాలి.
- స్థానిక సహవాసంతో సంబంధాలు ఏర్పరచుకోగల్గి ఉండాలి.
- వారు రెండు పనులు చేయవల్సి ఉంటుంది గనుక తమకనుకూలమైన సమయంలో ఆ వ్యాపారాన్ని నిర్వహించుకోగల వీలుండాలి.
- వారు తమ స్వంత ఇంటిలో ప్రభువును సేవించడానికి అది వీలు కల్పించాలి.

ఈ వ్యాపారం గూర్చి ప్రభువు చిత్తాన్ని తెలుసుకోవడానికి ప్రార్థించండి.

చర్చ: కాపరిత్వానికి సంబంధించిన విషయాలు. ఏలయనగా వారు ఎక్కువ సాధనములు లేక మిక్కిలి స్వేచ్ఛాసమయము కలిగియుండరు, వారు తప్పక.........

- ఇతరులు తమ గృహ ద్వారాలను తెరిచేంత వరకు వారు తమ ఇండ్లలోనే క్రొత్త సహవాసాలను ప్రారంభించాలి.
- చిన్న చిన్న సహవాసాలతో శిష్యులను తయారు చేయండి. దేవాలయాలలోగాని బహిరంగ ప్రదేశాలలో గాని కాదు.
- క్రొత్త నాయకులను ప్రత్యేకంగా చిన్న చిన్న గుంపులుగా ఏర్పరచి శిక్షణ నివ్వండి.
- త్వరితగతిని క్రొత్త మంద యొక్క బాధ్యత క్రొత్త నాయకులకు అప్పగించవలెను.
- ఇప్పుడు మీరు చదువుతున్న పాఠ్యప్రణాళిక వంటి పాఠాలను ఇతర సామాగ్రిని సమకూర్చుకొండి. ఈ పాఠ్యప్రణాళికలు చవకగా దొరికేవి, తేలికగా అనేక ప్రతులుగా మార్చుకోగలిగినవి అయిఉండాలి. మనం ఎన్నుకోవడానికి అవకాశం ఉండాలి.

**3. రాబోయే ఆరాధనా సమయానికి మీ తోటిపనివారితో కలిసి ప్రణాళిక సిద్ధపర్చుకొండి.**

ప్రస్తుత అవసరాలకు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

మొదటి భాగంలో ఇవ్వబడిన వాక్యభాగాలను చదివి, అకుల, ప్రిస్కిల్లల కథను చెప్పండి.

అకుల ప్రిస్కిల్లల కథ నుండి కొన్ని భాగాలను నాటికగా ప్రదర్శించండి.

మొదటి భాగంలో ఇవ్వబడిన వాక్యభాగాల నుండి నీవు నేర్చుకొన్న విషయాల ఆధారంగా ప్రశ్నలడగవచ్చు. విశ్వాసులంతా రెండు పనులను గూర్చి చర్చించడానికి ప్రోత్సహించండి.

రెండు పనులు చేస్తున్న వారుంటే, తమ పనిని దేవుడెలా ఆశీర్వదిస్తున్నాడో సాక్ష్యమివ్వాలి.

విశ్వాసులు తమ జీవనాధారంగా ఒకపని చేసుకొంటూ క్రీస్తుసంఘానికి సహాయపడగల మార్గాలేమిటో వెదకాలని చెప్పండి.

పిల్లలు తాము తయారుచేసుకొన్న నాటికను ప్రదర్శించాలి. పద్యాలను చదవాలి. ప్రశ్నలడగాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి – మత్తయి 22:1–14, చదవండి. సరియైన బట్టలు ధరించకుండా ఒక వివాహ వేడుకకు వెళ్ళిన వ్యక్తిని గూర్చి దానిలో ఉంది. ప్రత్యక్ష గుడారంలో సేవచేసేటప్పుడు అహరోను ధరించే వస్త్రాలతో దానిని పోల్చండి. మనం కూడా ప్రభువు బల్లను సమీపించేటప్పుడు క్రీస్తును మన ఆత్మీయ వస్త్రంగా ధరించాలని వివరించండి.

అందరు కలిసి **అపో.కా. 20:33–35**ను కంఠస్థం చేయండి. విశ్వాసులు చిన్న చిన్న గుంపులుగా కూడుకొని ఒకరినొకరు ప్రోత్సహించుకొని, ప్రణాళికలను సిద్ధం చేసుకొని ఒకరి కొరకు ఒకరు ప్రార్థించాలనీ, నిర్లక్ష్యం చేయబడిన ప్రజల కొరకు ప్రార్థించాలనీ చెప్పండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net